

జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

జన ఔషధి కేంద్రం ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, మే 2 (ఆంధ్రజ్యోతి): జన ఔషధి కేంద్రాల్లో మందులు కొనడం వల్ల పేదలకు ఆర్థిక భారం తగ్గుతుందని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ మంజీరా ట్రినిటీ హోమ్స్‌కు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాన్ని శుక్రవారం ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. జన ఔషధి కేంద్రాల్లో డూప్లికేట్ మందులు ఇస్తారన్న ప్రచారం అవాస్తవమని, వైద్యులు కూడా పేదలకు జన ఔషధి కేంద్రంపై గైడ్ చేస్తే బాగుంటుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జన ఔషధి కేంద్రాల ఏర్పాటుకు తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో రమణారెడ్డి, గోపీనాథ్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, రంగారెడ్డి మల్లారెడ్డి, మహేందర్, ప్రీతంరెడ్డి, శ్రీకర్‌రావు పాల్గొన్నారు.



హైడ్రా అధికారులతో కలిసి నల్లచెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

నల్లచెరువు రైతులకు న్యాయం చేస్తాం

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, మే 2 (ఆంధ్రజ్యోతి): నల్లచెరువు పట్టాదారులు.. రైతులకు టీడీఆర్, సరిహద్దుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం హైడ్రా అధికారులతో కృష్ణారావు సమావేశమయ్యారు. నల్లచెరువు రైతులు, పట్టాదారులకు టీడీఆర్ విషయంలో త్వరగా స్పష్టత ఇవ్వాలని హైడ్రా అధికారులను కోరారు. అనంతరం హైడ్రా అధికారులతో కలిసి నల్లచెరువును సందర్శించారు. చెరువుల సుందరీకరణకు కట్టుబడి ఉన్నామన్నారు. రైతులకు, పట్టాదారులకు ఉన్న అనుమానాలను హైడ్రా అధికారులు త్వరగా నివృత్తి చేసి అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు.

ఘనంగా సుదర్శన హోమం

కేపీహెచ్‌బీకాలనీ, మే 2 (ఆంధ్రజ్యోతి): శ్రీలాపార్క్‌ప్రైడ్‌లోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం త్రయోదశ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం సుదర్శన హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



శంకర జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న గరికపాటి నరసింహారావు

ముగిసిన శంకర జయంతి ఉత్సవాలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 2 (ఆంధ్రజ్యోతి): జగద్గురు ఆదిశంకరాచార్య భక్త మండలి ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీలో నిర్వహించిన శంకర జయంతి ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ఆదిశంకరాచార్య విరచిత శివాలనందలహరి స్తోత్రంపై గరికపాటి నరసింహారావు భక్తులకు ప్రవచనాలు వినిపించారు. తొమ్మిదో ఫేజ్‌లోని విజయ గణపతి ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించి, చివరి రోజున నాలుగోఫేజ్‌లోని సిద్ధి వినాయక ఆలయంలో వెంకట రామయ్య గురుస్వామి సహకారంతో అన్న సమరాధన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, నిర్వాహకులు గూడూరు శేఖర్‌రెడ్డి, రాంబాబునాయుడు, రామారావు, కోదండరామయ్య, అప్పారావు పాల్గొన్నారు.



వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నర్సింహాయాదవ్

స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా ఎదగాలి

- కార్పొరేటర్ నర్సింహాయాదవ్

ఓల్డుబోయినపల్లి, మే 2 (ఆంధ్రజ్యోతి): స్వయం ఉపాధితో యువత ఆర్థికంగా రాణించి కుటుంబానికి అండగా నిలవాలని కార్పొరేటర్ నర్సింహాయాదవ్ అన్నారు. డివిజన్ పరిధి హస్మత్‌పేట లైన్స్ టౌన్ కాలనీ మెయిన్ రోడ్డులో శ్రీనివాస్ కుమార్‌గౌడ్ ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం కార్పొరేటర్ నర్సింహాయాదవ్ ప్రారంభించారు. కార్యక్రమంలో డివిజన్ సెక్రెటరీ హరినాథ్, బీసీ అధ్యక్షుడు శ్రీనివాస్, మోహన్ ముదిరాజ్, మహేశ్, బాలరాజు, పోచయ్య, దేవేందర్, రాజు, సత్యనారాయణ, రాజుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలపై ఎంపీకి వినతి

గచ్చిబౌలి, మే 2(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఎంఐజీ కాలనీ వాసుల సమస్యలను పరిష్కరించాలని బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ మెదక్ ఎంపీ రఘునందన్‌రావును కోరారు. ఈ మేరకు ఎంఐజీ కాలనీ వాసులతో కలిసి ఆయన స్థానికంగా సమస్యలపై వివరించారు. దీనికి ఎంపీ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందని ఆయన మండిపడ్డారు. బీజేపీతోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఎంపీకి రవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

భద్రకాళి ఆలయంలో రమేశ్ ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న రమేశ్ దంపతులు

బాలానగర్, మే 2(ఆంధ్రజ్యోతి): వరంగల్ భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని శుక్రవారం కాంగ్రెస్ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేశ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రమేశ్ దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమ్మ సంఘం వారి ఆహ్వానం మేరకు వరంగల్ భద్రకాళి ఆలయాన్ని దర్శించుకున్నట్టు ఆయన తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని భద్రకాళి అమ్మవారిని ప్రార్థించినట్టు రమేశ్ చెప్పారు.

సామాన్యులకు దూరంగా ప్రజారవాణా..!

ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రజలు

పర్వత్‌నగర్ టూ కూకట్‌పల్లికి బస్సులు నడపాలని వినతి

అల్లాపూర్, మే 2 (ఆంధ్రజ్యోతి): ప్రజారవాణా సామాన్యులకు దూరమైంది. కూకట్‌పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్, పర్వత్‌నగర్ ప్రాంతాల్లో రోడ్లు, యూజీడీ, తాగునీరు, ఇతర వసతులు కల్పించడంతో చాలా మంది ఈ ప్రాంతంలో నివసించేందుకు ఆసక్తి చూపుతున్నారు. రెండు దశాబ్దాల్లోనే జనాభా పదింతలు పెరిగింది. పెరిగిన జనాభాకు అనుగుణంగా ప్రభుత్వం బస్సులు నడపడం లేదు. దీంతో మహిళలు, వృద్ధులు ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. గత్యంతరం లేక ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు, ప్రభుత్వం స్పందించి ఈ రూట్లలో బస్సులు నడపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

నామమాత్రంగా రెండు, మూడు బస్సులు..

అల్లాపూర్ పరిసర కాలనీలైన తులసినగర్, లక్ష్మినగర్, గాయత్రి నగర్, వివేకానందనగర్‌ల నుంచి ఎటూ వెళ్లాలన్నా రెండు, మూడు కిలోమీటర్లు దాటితే కాని ప్రజారవాణా సౌకర్యం లభించదు. పర్వత్ నగర్ మీద నుంచి ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే ఆర్టీసీ బస్సులు రెండు, మూడు ట్రిప్పులు తిరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో రోడ్డు సౌకర్యం బాగానే ఉంది. స్కూల్, కాలేజీ బస్సులు సజావుగానే తిరుగుతున్నాయి. మరీ ఆర్టీసీ బస్సులు నడపడానికి ఏంటి ఇబ్బందని ప్రజలు ఆర్టీసీ అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇదే అదనుగా చేసుకుని షేరింగ్ ఆటో వారు కిలోమీటరున్నర దూరానికే ఒక్కొక్కరి వద్ద రూ.20 వసూలు చేస్తున్నారు. గత్యంతరం లేక ప్రయివేటు వాహనాల్లో వెళ్లాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు. అల్లాపూర్ లాంటి ప్రాంతంలో ఆక్యుపెన్సీ లేని కారణంగా బస్సుల ఫ్రీక్వెన్సీ లేదు. బస్సుల సంఖ్యను పెంచితే తాము దర్జాగా బస్సుల్లోనే ప్రయాణిస్తామని ప్రజలు చెబుతున్నారు. అధికారులు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి ఈ రూట్లలో బస్సుల సంఖ్యను పెంచాలని పలువురు కోరుతున్నారు. అల్లాపూర్ ప్రాంతం నుంచి బస్సు రెవెన్యూ కలెక్షన్ అవకాశాలు మెండుగా ఉన్నా విశాలంగా లేని రోడ్డు కారణంగా డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారని అధికారులు అంటున్నారు. అల్లాపూర్ వాసుల ప్రజారవాణాకు రోడ్డు వెడల్పు లేకపోవటం కూడా ఓ శాపంగా పరిణమించిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



బోరబండ ప్రధాన రహదారిలో వెళుతున్న ఆర్టీసీ బస్సు

మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి ఉపయోగమేంటి?



బోరబండ దాకా ఉన్న బసులు అల్లాపూర్ మీదుగా హైటెక్ సిటీ వరకు నడపాలి. అప్పుడే మా లాంటి వారికి ప్రయోజనకరంగా ఉంటుంది. బస్సులు అన్ని రూట్లలో నడపకుండా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తే లాభమేంటి? బస్సులు లేక షేరింగ్ ఆటోలో వెళ్దామంటే సమయం వృధా అవుతోంది. మేం బోరబండ వెళ్లి బస్సెక్కాలంటే ముందు రూ.20 ఆటోలకు చెల్లించాలి. అందుచేత పర్వత్ నగర్ మీదుగా బస్సులు మరిన్ని నడపాలి.

- స్వర్ణ లక్ష్మి, ఉపాధ్యాయిని

కూకట్‌పల్లి, నిజాంపేట వైపు బస్సులను నడపాలి



పర్వత్ నగర్ నుంచి కూకట్‌పల్లి, పటాన్‌చెరు, నిజాంపేట వైపు బస్సులు నడపాలి. అల్లాపూర్ అన్ని విధాలుగా కూకట్‌పల్లికి అనుసంధానింపబడి ఉన్నా అక్కడికి వెళ్లాలంటే మూడు రకాల ప్రయాణాలు చేయాల్సి వస్తోంది. జిల్లా హెడ్ క్వార్టరైన మేడ్చల్ వైపుకు కూడా బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలి.

- పండరి, ప్రైవేట్ ఉద్యోగి, తులసినగర్

ఇరుకు రోడ్లతో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారు



మహాలక్ష్మి స్కీమ్ కారణంగా బస్సు ఆక్యుపెన్సీ పెరిగిన మాట వాస్తవమే. అయితే బోరబండ నుంచి అల్లాపూర్ దారి ఇరుకుగా ఉండడంతో డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారు. గతంలో డ్రైవర్లపై దాడి జరిగిన సంఘటనలున్నాయి. అవసరమైతే ఇంకో ట్రిప్పు ఏర్పాటు చేస్తాం. పర్వత్‌నగర్, తులసినగర్ స్టాపుల్లో టైం టేబుల్‌ను కూడా ఏర్పాటు చేస్తాం.

- డి. హరి, డిపో మేనేజరు, కూకట్‌పల్లి

ఆడపడుచులకు అండగా కల్యాణలక్ష్మి

- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 2 (ఆంధ్రజ్యోతి): పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి కొండంత అండగా నిలుస్తోందని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్‌పల్లి మండలంలోని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబీహాబేగంతో కలిసి లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలు అమలయ్యేదాకా ప్రజల పక్షాన పోరాడుతానని ప్రజలకు హామీనిచ్చారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్‌దేనని ఆయన అన్నారు. తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వామినాయక్, నాయబ్ వినయ్‌కుమార్, గిరిదార్ అగస్టిన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిబాబుచౌదరి, పాతూరి గోపి, వలవల నాయుడు, నూతి రాంబాబు నాయుడు, రంగ మోహన్, శ్రీనివాస్‌రెడ్డి, రాము, శ్రీరాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అల్లాపూర్: అల్లాపూర్ డివిజన్‌కు చెందిన 58 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరయ్యాయి. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కృష్ణారావు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మహిళలు ఈ డబ్బును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఎమ్మార్వో స్వామి, కార్పొరేటర్ సబీహాబేగం పాల్గొన్నారు.

బాలానగర్: బాలానగర్ మండల కార్యాలయంలో 145 మంది ఆడపడుచులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. బాలానగర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్, కార్పొరేటర్లు ముద్దం నర్సింహాయాదవ్, పండాల సతీశ్ గౌడ్, ఆవుల రవీందర్‌రెడ్డి, శిరీష బాబురావు, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు గౌసొద్దీన్ పాల్గొన్నారు.

ఘనంగా బ్లూరోజ్ బిహేవియర్ థెరపీ వార్షికోత్సవం

- ముఖ్య అతిథులుగా డీఎస్పీ కృష్ణప్రసాద్, కార్పొరేటర్ శ్రీనివాసరావు హాజరు



ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన

కేపీహెచ్‌బీకాలనీ, మే 2 (ఆంధ్రజ్యోతి): పుట్టుకతోనే సరిగ్గా మాటలు రాకపోయినా, ప్రవర్తనలో తేడాలు గమనిస్తే వెంటనే బిహేవియర్ థెరపీ కేంద్రాల ద్వారా మాములు స్థితికి తెస్తున్నారని డీఎస్పీ కృష్ణప్రసాద్, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. తొమ్మిదో ఫేజ్‌లోని బ్లూరోజ్ బిహేవియర్ థెరపీ ఏడవ వారికోత్సవ వేడుకలను శుక్రవారం సర్దార్‌పటేల్ నగర్‌లోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ, పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. పిల్లలు ఎదిగే కొద్ది వారిలో మార్పులు వస్తాయన్నారు. పిల్లల్లో వస్తున్న మార్పులను గమనిస్తూ వారు ఇష్టమైన రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని టీచర్లకు సూచించారు. సామాన్య పిల్లలు మాదిరిగానే చదువు, ఆటాపాటల్లో రాణిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో నిర్వాహకులు ఉమామహేశ్వరి, కుంచాల భాస్కర్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హోల్‌సేల్ వ్యాపారులపై చర్యలు తీసుకోండి

- రిటైల్ వెజిటబుల్ వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు
- ఏఎంసీ చైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందజేత



కూకట్‌పల్లి ఏఎంసీ చైర్‌పర్సన్ పుష్పారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న రిటైల్ వెజిటబుల్ వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

బాలానగర్, మే 2(ఆంధ్రజ్యోతి): హోల్‌సేల్ వ్యాపారులు రిటైల్‌గా అమ్ముతూ తమ పొట్ట కొడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని భరత్‌నగర్ మార్కెట్‌కు చెందిన రిటైల్ వెజిటబుల్ వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఏఎంసీ చైర్‌పర్సన్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం వారు కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కొండకింది పుష్పారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముప్పై సంవత్సరాలుగా రిటైల్‌గా కూరగాయలు విక్రయించుకుంటూ జీవనం సాగిస్తున్నామని, సుమారు ఈ వ్యాపారంపై 300 కుటుంబాలు జీవిస్తున్నాయని వారు తెలిపారు. కొద్ది రోజులుగా మార్కెట్‌లో ఉన్న హోల్‌సేల్ వ్యాపారులు వారి కాంటాల పక్కన తెలిసిన వారితో కాంటాలు పెట్టించి రిటైల్‌గా విక్రయిస్తున్నారని, దీంతో తమకు గిరాకీ రావడం లేదని వాపోయారు. వెంటనే హోల్‌సేల్ వ్యాపారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు దత్తారామ్, జనరల్ సెక్రెటరీ స్వామి, మహేశ్, సాగర్, రవీందర్‌గౌడ్, పవన్‌కుమార్, అశోక్ పాల్గొన్నారు.



మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్పొరేటర్ మహేందర్, చిత్రంలో బీజేపీ నాయకులు

కులగణన నిర్ణయం చరిత్రాత్మకం

కూకట్‌పల్లి, మే 2 (ఆంధ్రజ్యోతి): భారతదేశంలో జనగణనతో పాటు కులగణన చేస్తామని కేంద్రం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమని ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూకట్‌పల్లి అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. మూసాపేటలో మోదీ చిత్రపటానికి శుక్రవారం క్షీరాభిషేకం చేసి వారు మాట్లాడారు. తెలంగాణలో కులగణనలో తూతూ మంత్రంగా చేశారని విమర్శించారు. 2011 జనగణన కూడా సరైన విధంగా జరగలేదన్నారు. నూతన సంస్కరణలతో భారతదేశం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మూసాపేట అధ్యక్షుడు ఎర్రస్వామి, విజయభవాని, సద్గుణారెడ్డి, మల్లేశ్‌గౌడ్, కూకట్‌పల్లి కేశవ, అల్లూరి రామరాజు, సుధ, చారి తదితరులు పాల్గొన్నారు.

మిస్‌వరల్డ్ పోటీ ఏర్పాట్లలో అపశ్రుతి

- విద్యుదాఘాతంతో ఒకరికి గాయాలు
- గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ హబీబుల్లా

రాయదుర్గం, మే2 (ఆంధ్రజ్యోతి): మిస్ వరల్డ్ పోటీల కోసం నగరంలోని పలు కూడళ్లను విద్యుత్ కాంతులతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ పనులు చేస్తుండగా ఒక యువకుడు విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఈ సంఘటన గచ్చిబౌలి సర్కిల్ వద్ద జరిగింది. గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ హబీబుల్లా ఖాన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్ర శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం హనుమంతపురం గ్రామానికి చెందిన వై. ఉపేందర్ మూసాపేట్ ప్రగతి నగర్‌లో నివాసం ఉంటున్నాడు. మూడేళ్లుగా టీజీఎస్‌పీడీసీఎల్‌లో కాంట్రాక్ట్ డ్రైవర్ అండ్ ఎలక్ట్రికల్ వర్కర్‌గా పని చేస్తున్నాడు. మిస్ వరల్డ్ పోటీల పనుల్లో భాగంగా గచ్చిబౌలి సర్కిల్‌లో చిందరవందరగా ఉన్న విద్యుత్ కేబుల్ వైర్లను తొలగించాలని శుక్రవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం 12.50 గంటలకు గచ్చిబౌలి ఫ్లైఓవర్.. జీప్ షోరూమ్ వద్ద విద్యుత్ తీగలను తొలగిస్తుండగా అతను షాక్‌కు గురయ్యాడు. వెంటనే ఇతర సిబ్బంది దగ్గరలోని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతనికి చికిత్స కొనసాగుతుంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. పని ప్రదేశాల్లో జాగ్రత్తగా ఉండాలని, తగిన ఏర్పాట్లు చేసుకోవాలని గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ హబీబుల్లా సూచించారు.

కూకట్‌పల్లి రైతు బజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 2 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 13, వంకాయ 18, బెండకాయ 35, పచ్చిమిర్చి 35, బజ్జిమిర్చి 35, కాకరకాయ 45, బీరకాయ 35, క్యాబేజీ 10, బీన్స్ 75, క్యారెట్ 18, గోబిపువ్వు 23, దొండకాయ 23, చిక్కుడుకాయ 45, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 21, క్యాప్సికం 45, ఆలుగడ్డ 25, కీర 23, దోసకాయ 18, సొరకాయ 12, పొట్లకాయ 18, కంద 80, ఉల్లిపొరక 23, ఉల్లిగడ్డ 16, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 35, ముల్లంగి 4-5, చిలగడదుంప 30, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు 60-70, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండుమిర్చి 80, ఉసిరి 95, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 20, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు శనివారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

అసెంబ్లీ సెగ్మెంట్ల పరిశీలకుల నియామకం

బాలానగర్, మే 2(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాలకు పరిశీలకులను నియమించింది. కూకట్‌పల్లికి వీరబాబు, కుత్బుల్లాపూర్‌కు చిలుకూరి హరిచంద్(బాలానగర్), సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు టీజీకే మూర్తి, మల్కాజిగిరి కి సుంకరి వెంకటేశ్, జంగారెడ్డి, మేడ్చల్‌కు రాములుయాదవ్, ఎల్‌బీనగర్‌కు ఓగ్గు చంద్రశేఖర్, కర్ణం గోపి నియమితులయ్యారు. ఈ నెల 5లోగా కేటాయించిన నియోజకవర్గాల్లో సమావేశాలు ఏర్పాటు చేయాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించినట్టు నేతలు చెబుతున్నారు.

పశ్చిమ బెంగాల్ కార్మికుడి అదృశ్యం



రాబిదాస్

కేపీహెచ్‌బీకాలనీ, మే 2 (ఆంధ్రజ్యోతి): పశ్చిమ బెంగాల్ రాబినపుర ప్రాంతానికి చెందిన దూఖియా రాబిదాస్ (56) కూకట్‌పల్లి ప్రాంతంలో అదృశ్యమయ్యాడు. హానర్ నిర్మాణ సంస్థ ప్రాంగణంలో కార్మికులు నివాసం ఉంటున్న ప్రాంతం నుంచి ఏప్రిల్ 27న వెళ్లిన వ్యక్తి ఎంతకీ తిరిగి రాకపోవడం, చుట్టు పక్కల వెతికినా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే కూకట్‌పల్లి పీఎస్ 8712567871లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, మే 2 (ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ బాలాజీనగర్ సెక్షన్ పరిధిలో మెయింటనెన్స్ కోసం శనివారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ భీమాలింగప్ప ఓ ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9.30 నుంచి 10.30 వరకు పుల్లారెడ్డి కాంపౌండ్, సేవాలాల్ నగర్, మెజిస్టిక్ విల్లాస్, మూసాపేట్, గూడ్స్‌షెడ్ రోడ్డు, ఎస్పీ నగర్, అంబేద్కర్‌నగర్, న్యూ బాలాజీనగర్, వివేక్‌నగర్, పీపుల్స్ హాస్పిటల్, బాలాజీనగర్, సాయిబాబా టెంపుల్, రాందేవ్‌రావు హాస్పిటల్, వివేక్‌నగర్, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్, ఓమ్ని హాస్పిటల్ వెనకాల ఉన్న ప్రాంతంలో విద్యుత్ ఉండదని ఏఈ తెలిపారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేశ్వరరావు

బాలానగర్, మే 2(ఆంధ్రజ్యోతి): అధైర్యపడవద్దు.. తాను అండగా ఉంటానని రాజ్‌కుమార్ కుటుంబసభ్యులకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డెపల్లి రాజేశ్వరరావు హామీనిచ్చారు. అనారోగ్యంతో బాలానగర్ డివిజన్ బూత్ అధ్యక్షుడు, బీజేపీ నాయకుడు రాజ్‌కుమార్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాజేశ్వరరావు శుక్రవారం రాజ్‌కుమార్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఏ కష్టం వచ్చిన రాజ్‌కుమార్ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.



సారు.. బాగు చేయరూ

కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయ సమీపంలో ఉన్న బస్టాప్‌లో ఆర్టీసీ బస్సులు నిలిపేందుకు డివైడర్ పోల్స్ ఏర్పాటు చేశారు. కొద్ది రోజుల క్రితం అక్కడున్న పోల్ విరిగిపోయింది. వీలైనంత త్వరగా పోల్‌ను తిరిగి ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కూకట్‌పల్లి, మే 2 (ఆంధ్రజ్యోతి)

వేసవి శిక్షణ శిబిరాలు షురూ

గచ్చిబౌలి, మే2(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని స్టేడియంలో వేసవి శిక్షణ శిబిరాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్, మేనేజింగ్ సోని బాలాదేవి ఆధ్వర్యంలో ఈ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, కరాటే, క్రికెట్, స్కేటింగ్, బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, యోగా, జుంబా క్లాసులు మొత్తం 11 క్రీడా విభాగాల్లో శిక్షణ అందిస్తున్నట్టు వారు తెలిపారు. జూన్ 6వరకు కొనసాగుతాయని స్టేడియం పరిపాలన అధికారి కె.మధు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | హరిబాబు : 99854 11086

సోషల్ రెస్పాన్సిబులిటీకి సెల్యూట్



షీటీమ్స్ తాలూకా 12 యాక్టివా వాహనాలను జాయింట్ సీపీ గజారావు భూపాల్‌తో కలిసి సీపీ అవినాష్ మహంతి జెండా ఊపి ప్రారంభించారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా భాగ్య నగర్ గ్యాస్ లిమిటెడ్, ఎస్సీఎస్సీ వారు వీటిని అందజేశారు. కార్యక్రమంలో పలువురు డీసీపీలు, భాగ్య నర్ గ్యాస్ లిమిటెడ్, ఎస్సీఎస్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

హైదరాబాద్ సిటీ, (ఆంధ్రజ్యోతి)



సుందరీకరణ ఏర్పాట్ల పరిశీలన



బీహెచ్ఎల్ ఫై ఓవర్ బ్రిడ్జి సుందరీకరణలో భాగంగా ఎంపీ రఘునందన్‌రావు, జాతీయ రహదారులు రీజినల్ ఆఫీసర్ కృష్ణప్రసాద్ మొక్కల ఏర్పాట్ల పనులను పరిశీలించారు.

- చందానగర్, (ఆంధ్రజ్యోతి)

వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం



స్వామివారికి అభిషేకం చేస్తున్న అర్చకులు

ఖైల్‌కాలనీ, మే 2(ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో గల వేంకటేశ్వర, యోగేశ్వర స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కాలనీలో దేవాలయాన్ని నిర్మించి, విగ్రహాలను ప్రతిష్ఠించి 56 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా వేడుకలను కనుల పండువగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం దేవస్థాన ప్రాంగణంలో గల అన్ని ఆలయాల్లో విశేష పూజలను నిర్వహించారు. పద్మావతి, అండాల్ అమ్మవారి ఆలయాల్లో విశేష పూజలు జరిగాయి. శ్రీనివాసుడి మూల విగ్రహానికి పంచామృతాభిషేకం, అర్చనలు జరిగాయి. విష్వక్సేన పూజ, పుణ్యావచనం, చతుర్దశకలశ ఆరాధన, వేంకటేశ్వరస్వామికి ద్వాదశ సూక్త సమేత పంచామృతాభిషేకం జరిగింది. స్వామి మూల విగ్రహానికి విశేష ఫల పంచామృతాభిషేకం, సాయంత్రం మృత్సంగ్రహణం, అంకురార్పణ వాస్తుపూజ, వాస్తు హోమం, ధ్వజారోహణ జరిగింది. యాగశాలలలో అంకురార్పణ, వాస్తుపూజ, అగ్నిప్రతిష్ఠాపన, వాస్తుహోమం, మహాసుదర్శన హోమం, లక్ష్మి అమ్మవారికి విశేషపూజలు జరగగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను విశేషవాహనంపై అలంకరించి దేవాలయ ప్రాంగణంలో ఊరేగించారు. దేవస్థాన ప్రధానార్చకులు రామకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో ఆలయ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, మే2 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో మరమ్మతు చేస్తుండటంతో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతోందని గచ్చిబౌలి ఏఈ తెలిపారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, తిరిగి సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు ఖాజాగూడ గ్రామం, ఏసీ అంట్లాంటిక్ అపార్టుమెంటు, వీకర్ సెక్షన్ కాలనీ, ఓక్రిడ్జ్ స్కూల్, కుమ్మరబస్తీ, సాయి ఐశ్వర్య, అపర్ణా టవర్స్, నానక్‌రామ్‌గూడ గ్రామం, మీనాక్షి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఉదయం 9 నుంచి 9.30 గంటల వరకు జేవి కాలనీ, నానక్‌రామ్‌గూడ, సాయి ఐశ్వర్యలేఅవుట్, మీనాక్షి ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని, ఉదయం 8 నుంచి 11 గంటల వరకు జయభేరీ ఎన్‌క్లేవ్, ఎస్కీ స్టాఫ్ కాలేజ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచి పోనుందని పేర్కొన్నారు. సాయంత్రం 4.30 నుంచి 5 గంటల వరకు జర్నలిస్టు కాలనీ, ఫైర్ స్టేషన్, 60 గజాల ప్లాట్లు ప్రాంతం గౌలిదొడ్డి, ఇందిరా నగర్, ఓల్డ్ గచ్చిబౌలి, సెంట్రల్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని, సాయంత్రం 3.30 నుంచి 3.30 గంటల వరకు రాయదుర్గం, మధురానగర్, ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని స్పష్టం చేశారు. ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు గాయత్రి కాలనీ, ఆర్‌టిటిసి, మహిళామండలి ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఉండదని, సాయంత్రం 4 నుంచి 4.30 గంటల వరకు రాక్ ఎన్‌క్లేవ్, బ్రహ్మకుమారీస్, ఎస్ఎంఆర్ సింఫొనీ, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సుందరయ్య విజ్ఞాన కేంద్రం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నట్లు పేర్కొన్నారు.

హైదర్‌నగర్: భాగ్యనగర్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు భాగ్యనగర్, భాగ్యనగర్ మెయిన్ రోడ్డులో విద్యుత్ ఉండదన్నారు. అడ్డగుట్ట ఫీడర్ పరిధిలోని 3.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, వినాయక్‌నగర్ ఫీడర్ పరిధిలో 9.30 నుంచి 10 గంటల వరకు అడ్డగుట్ట రోడ్డు నంబర్ 1 నుంచి 7, ఫేజ్-11, భాగ్యనగర్, సమతానగర్, జయనగర్, కళామందిర్‌రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. ఎల్లమ్మంబడ ఫీడర్, జన్మభూమి కాలనీ ఫీడర్ల పరిధిలో ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.



మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చరిత్రాత్మకం

హైదర్‌నగర్, మే 2 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం కులగణన నిర్ణయం చరిత్రాత్మకమని బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు అన్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో ఆయన మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కులగణన చేపట్టాలన్న చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

బీహెచ్‌ఈఎల్ ఫ్లైఓవర్ బ్రిడ్జి ముస్తాబు

5న ప్రారంభించనున్న కేంద్రమంత్రి గడ్కరీ, రాష్ట్ర మంత్రులు

- ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం
- తీరనున్న ట్రాఫిక్ కష్టాలు
- సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న పలువురు



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న బీహెచ్ఈఎల్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి

చందానగర్, మే3 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి (65) బీహెచ్ఈఎల్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభానికి సిద్ధమైంది. ఈనెల 5న కేంద్ర మంత్రి గడ్కరీ, రాష్ట్ర మంత్రులు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నారు. ఇందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఫ్లై ఓవర్‌బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యాయి. దీంతో ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయని పలువురు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ప్రత్యేకత....

బీహెచ్ఈఎల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రత్యేకత ఉంది. సిగ్నల్ ఫ్రీ జంక్షన్ బ్రిడ్జి కావడంతో వాహనాలు ఎక్కడా ఆగకుండా వెళ్లేందుకు అనుగుణంగా నిర్మించారు. బ్రిడ్జి 6 లైన్లు, సర్వీస్ రోడ్డు కూడా 6 లైన్లు నిర్మించారు. కేవలం ఫ్లై ఓవర్ బ్రిడ్జి 1300 వందల మీటర్లు(1.03)కిలో మీటర్లు పొడవు, 1.65 కిలోమీటర్లు సర్వీస్‌రోడ్డు నిర్మించారు.

- బీహెచ్ఈఎల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయ్యాయి. విద్యుత్ దీపాలు అమరిక, వాల్ పెయింటింగ్ కూడా పూర్తిచేశారు. సూచిక బోర్డులను కూడా అమర్చారు. 15 రోజుల నుంచి ట్రయల్ రన్ కోసం వాహనాలు కూడా రాకపోకలు సాగిస్తున్నాయి.

ఇంకా చేయాల్సిన పనులు...

బ్రిడ్జి ప్రారంభానికి సిద్ధంగా ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే కొన్ని పనులు చేయాల్సి ఉంది. బ్రిడ్జిపై వాహనాల అతివేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్లు అమర్చాలి. రేడియం స్టికర్లు ఏర్పాటు చేయడం, సర్వీస్ రోడ్డులో కూడా రేడియం స్టికర్లు, జాతీయ రహదారి చందానగర్ కళ్యాణి హోటల్ వద్ద నగరానికి సరఫరా అయ్యే మంజీరా మెగా పైపులు లీక్ అవుతున్నాయి. జలమండలి అధికారులు లీకేజీని అరికట్టితే 20 మీటర్ల సర్వీస్ రోడ్డు నిర్మాణ చేయాల్సి ఉంది.

ఉపయోగాలు

జాతీయ రహదారి 65 బీహెచ్ఈఎల్ బ్రిడ్జితో ట్రాఫిక్ రద్దీని నియంత్రించవచ్చు. ఈ రహదారిపై హైదరాబాద్ నుంచి పూణె, కర్ణాటక, షిరిడీ, మహారాష్ట్రకు నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగుతున్నాయి. అంతే కాకుండా సంగారెడ్డి, సదాశివపేట, శంకర్‌పల్లి, పటాన్‌చెరులతో పాటు తదితర ప్రాంతాల నుంచి ఐటీ కంపెనీల్లో విధులు నిర్వహించేందుకు వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నారు. కూకట్‌పల్లి, మెహిదీపట్నం వైపు వెళ్లే వాహనాలు సాఫీగా వెళ్లేందుకు దోహదపడుతుంది.

- బీహెచ్ఈఎల్ చౌరస్తా నుంచి మియాపూర్ ఆల్విన్ చౌరస్తా వరకు జాతీయ రహదారికి ఆరు వైపుల ఏర్పాటు చేసుకున్న వ్యాపార డబ్బాలు, టీ స్టాల్స్‌లతో పాటు ఇతర వ్యాపార నిర్వహణ కోసం ఏర్పాటు చేసుకున్న వాటిని జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్తంగా తొలగించనున్నారు. చందానగర్ ఉపకమిషనర్ పి.మోహన్‌రెడ్డి టౌన్‌ప్లానింగ్ అధికారులతో సమావేశం కూడా నిర్వహించి జాతీయ రహదారికి ఇరువైపుల ఉన్న వ్యాపార డబ్బాలను తొలగించాలని సూచించారు. ఎవరైన అడ్డు వస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని టౌన్‌ప్లానింగ్ అధికారులకు సూచించారు. మరో రెండు, మూడు రోజుల్లో రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఆక్రమణల తొలగించనున్నారు. ఏదిఏమైనా ఫ్లైఓవర్ బ్రిడ్జి మాత్రం ప్రారంభానికి సిద్ధంగా ఉందని జాతీయ రహదారుల డీఈ రమాకృష్ణ తెలిపారు.

మూణ్నాళ్ల ముచ్చటేనా?

- అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలకు తిలోదకాలు
- ఎంఏనగర్ ధర్మపురికి వెళ్లే రహదారులు గుంతలమయం
- పైపులైన్, మ్యాన్‌హోల్స్ నిర్మాణం అస్తవ్యస్తం
- ప్రజాధనం వృథా.. ఇబ్బందుల్లో ప్రజలు



రేగుల కుంట వద్ద ధర్మపురి క్షేత్రం వద్ద అధ్వానంగా మారిన రోడ్లు



దీప్తిశ్రీనగర్‌లో కొత్త పైప్‌లైన్ కోసం తవ్విన రోడ్లు

మియాపూర్, మే 2(ఆంధ్రజ్యోతి): దీప్తిశ్రీనగర్ నుంచి ఎంఏనగర్ ధర్మపురి క్షేత్రానికి వెళ్లే రహదారులు ఇప్పటికే అనేకసార్లు వేసినా గాని గుంతలు ఏర్పడి అధ్వానంగా తయారయ్యాయి. ఇదే రహదారిలో చేపట్టిన పైప్‌లైన్, మ్యాన్‌హోళ్ల నిర్మాణం అస్తవ్యస్తంగా ఉంది. డ్రైనేజీ నీరు రోడ్లపైనే ఆగి రహదారులు దుర్గంధ భరితంగా మారుతున్నాయి. ఈ ప్రాంతంలో ఇప్పటికే కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన ప్రజాధనం వృథాగా పోతుంది. అధికారుల పర్యవేక్షణతో కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం లేకుండా పనులను చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులు

వేసవి శిక్షణ శిబిరాలు షురూ

గచ్చిబౌలి, మే2(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలిలోని స్టేడియంలో వేసవి శిక్షణ శిబిరాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఛైర్మన్, మేనేజింగ్ సోనిబాలదేవి ఆధ్వర్యంలో ఈ శిక్షణ శిబిరాలు ప్రారంభించారు. ఈ ఏడాదిలో 11 క్రీడా విభాగాల్లో అథెటిక్స్ ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, కరాటే, క్రికెట్, స్కేటింగ్, బాస్కెట్‌బాల్, స్విమ్మింగ్, యోగా, జుంబా క్లాసులు చెబుతున్నారు. జూన్ 6వరకు కొనసాగుతాయని స్టేడియం పరిపాలన అధికారి కె.మధు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమస్యలపై ఎంపీకి వినతి

గచ్చిబౌలి,మే2(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఎంఐజీ కాలనీ వాసుల సమస్యలను పరిష్కరించాలని బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవి కుమార్‌యాదవ్ విన్నవించారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావును ఆయన కలిసి వినతి అందజేశారు. ఎంఐజీ కాలనీ వాసులతో కలిసి ఆయన స్థానికంగా సమస్యలపై వివరించారు. దీనికి ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు, త్వరలోనే కాలనీలో పర్యటిస్తానని తెలిపారని పేర్కొన్నారు.

మిస్‌వరల్డ్ పోటీ ఏర్పాట్లలో అపశ్రుతి

విద్యుదాఘాతంతో ఒకరికి గాయాలు

రాయదుర్గం, మే2 (ఆంధ్రజ్యోతి): మిస్ వరల్డ్ పోటీల కోసం నగరంలోని పలు కూడళ్లను విద్యుత్ కాంతులతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ పనులు చేస్తుండగా ఒక యువకుడు విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఈ సంఘటన గచ్చిబౌలి సర్కిల్ వద్ద జరిగింది. గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ హబీబుల్లా ఖాన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్ర శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం హనుమంతపురం గ్రామానికి చెందిన వై. ఉపేందర్ మూసాపేట్ -ప్రగతి నగర్‌లో నివాసం ఉంటున్నాడు. మూడేళ్లుగా టీజీఎస్‌పీడీసీఎల్‌లో కాంట్రాక్ట్ డ్రైవర్ అండ్ ఎలక్ట్రికల్ వర్కర్‌గా పని చేస్తున్నాడు. మిస్ వరల్డ్ పోటీల పనుల్లో భాగంగా గచ్చిబౌలి సర్కిల్‌లో చిందరవందరగా ఉన్న విద్యుత్ కేబుల్ వైర్లను తొలగించాలని శుక్రవారం విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం 12.50 గంటలకు గచ్చిబౌలి ఫ్లైఓవర్.. జీప్ షోరూమ్ వద్ద విద్యుత్ తీగలను తొలగిస్తుండగా అతను షాక్‌కు గురయ్యాడు. వెంటనే ఇతర సిబ్బంది దగ్గరలోని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. వెంటనే వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.





ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ

ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

హైదర్‌నగర్,మే2(ఆంధ్రజ్యోతి): పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా ముస్లింలు ర్యాలీ నిర్వహించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో ఎల్లమ్మబండ చౌరస్తా వరకు చేపట్టారు. ఏపీజే అబ్దుల్‌కలాం విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ జెండాలను చేబూని పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు ముస్లింలు పాల్గొన్నారు.

జనఔషధి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

కేపీహెచ్‌బీకాలనీ, మే 2 (ఆంధ్రజ్యోతి): జనఔషధి కేంద్రాల్లో మందులు కొనడం వల్ల పేదలకు ఆర్థిక భారం తగ్గుతుందని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ మంజీరా ట్రినిటీ హోమ్స్‌కు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి జన ఔషధి కేంద్రాన్ని శుక్రవారం ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. జన ఔషధి కేంద్రాల్లో డూప్లికేట్ మందులు ఇస్తారన్న ప్రచారం అవాస్తవమని, వైద్యులు కూడా పేదలకు జన ఔషధి కేంద్రంపై గైడ్ చేస్తే బాగుంటుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జన ఔషధి కేంద్రాల ఏర్పాటుకు తన వంతుగా కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో రమణారెడ్డి, గోపీనాథ్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, రంగారెడ్డి మల్లారెడ్డి, మహేందర్, ప్రీతంరెడ్డి, శ్రీకర్‌రావు పాల్గొన్నారు.

నల్లచెరువు రైతులకు న్యాయం చేస్తాం

- ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, మే 2 (ఆంధ్రజ్యోతి): నల్లచెరువు పట్టాదారులు.. రైతులకు టీడీఆర్, సరిహద్దుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం హైడ్రా అధికారులతో కలిసి ఆయన సమావేశమయ్యారు. నల్లచెరువు రైతులు, పట్టాదారులకు టీడీఆర్ విషయంలో త్వరగా స్పష్టత ఇవ్వాలని అధికారులను కోరారు. అనంతరం వారితో కలిసి ఎమ్మెల్యే నల్లచెరువును సందర్శించారు. చెరువుల సుందరీకరణకు కట్టుబడి ఉన్నామన్నారు. రైతులకు, పట్టాదారులకు ఉన్న అనుమానాలను హైడ్రా అధికారులు త్వరగా నివృత్తి చేసి అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు.



ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి

హరిబాబు : 99854 11086



జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఆకుల సతీష్ తదితరులు

తరగతి గదుల నిర్మాణానికి సహకరించాలని వినతి

నిజాంపేట్, మే 2 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లిలో ప్రభుత్వ స్థలంలో స్కూల్ గదుల నిర్మాణానికి సహకరించాలని బీజేపీ నేత ఆకుల సతీష్ తదితరులు శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి చంద్రవతిని కలిసి విజ్ఞప్తి చేశారు. జలమండలికి ప్రభుత్వం గతంలో కేటాయించిన స్థలంలో ఎక్కువగా ఉన్న 20 గుంటలను ప్రభుత్వ పాఠశాలకు కేటాయించారు. అయితే ఆ స్థలంలో 16 తరగతి గదుల నిర్మించేందుకు ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీ ముందుకు వచ్చింది. పనులు ప్రారంభించేందుకు వెళ్తుండగా జలమండలి అధికారులు ఆ స్థలం తమదేనని అడ్డుకున్నారు. పాఠశాల నూతన తరగతి గదుల నిర్మాణం నిలిచిపోతుండటంతో బీజేపీ నేత ఆకుల సతీష్ శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి చంద్రవతిని కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా చంద్రావతి ఆర్డీఓకు ఆ స్థలంలో హద్దులను గుర్తించి పాఠశాల నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కాగా, ఈ స్థలంలో జలమండలి అధికారులు గదులను నిర్మించకుంటా అడ్డుకుంటే జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆకుల సతీష్ బృందం హెచ్చరించింది. కార్యక్రమంలో అమరేశ్వరి, అరుణ్‌రావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



గజేందర్‌బాబు దంపతులను పూలమాలతో సత్కరిస్తున్న శ్రీశైలంగౌడ్

నిజాయితీగల ఉద్యోగులు రావాలి: కూన

షాపూర్‌నగర్, మే 2(ఆంధ్రజ్యోతి): గజేందర్‌బాబు తన సుదీర్ఘ ఉద్యోగ కాలంలో పలు హోదాల్లో నిజాయితీగా పని చేశారని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. శుక్రవారం గాజులరామారంలోని చిత్తారమ్మ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన పెరియా గజేందర్‌బాబు ఉద్యోగ విరమణ సభలో కూన పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గజేందర్‌బాబు దంపతులను పూలమాల, శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ, 1985లో గజేందర్‌బాబు గాజులరామారం ట్విట్టర్‌గా ఉద్యోగంలో చేరి దాదాపు 30 ఏళ్ల పాటు తన సేవలను నియోజకవర్గం ప్రజలకు అందించారని అన్నారు. నాలుగేళ్లు ఇంటెలిజెన్స్‌లో పని చేశారన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు నిజాయితీగల ఉద్యోగులు రావాలని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, స్థానిక నాయకులు, జీహెచ్‌ఎంసీ సహ ఉద్యోగులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.



జయభేరి కాలనీలోని రోడ్డుపై వరదలా పారుతున్న మురుగు

నిత్యం పొంగిపొర్లుతున్న డ్రైనేజీ

- పైప్‌లైన్ల అభివృద్ధిపై అధికారుల నిర్లక్ష్యం
- రోడ్లపై ఏరులైన పారుతున్న మురుగు

పేట్‌బషీరాబాద్, మే 2(ఆంధ్రజ్యోతి): మురుగునీరు పొంగడం, మరమ్మతులు చేయడం.. మళ్లీ డ్రైనేజీ పొంగడం.. కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని జయభేరి కాలనీలో నిత్యం కనిపించే దృశ్యమిది. కాలనీ ఏర్పడి దాదాపు 32 ఏళ్లు అవుతోంది. అప్పట్లో వేసిన డ్రైనేజీ పైప్‌లైన్లే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. కాలనీలో నిర్మించిన కొత్త ఇళ్లు, పెరిగిన జనాభాకు అనుగుణంగా డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థను అభివృద్ధి చేయకపోవడంతో రోజు రోజుకూ డ్రైనేజీ సమస్య జఠిలమవుతోంది. ఇలా ఉండగా, శుక్రవారం ఉదయం రహదారులపై పారుతున్న మురుగునీటిని చూసి కాలనీవాసులు వర్షం పడి వరద పారుతుందేమోనని అనుకున్నారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు కాలనీలో ప్రస్తుత జనాభాకు అనుగుణంగా కొత్త పైప్‌లైన్లను వేసి మురుగునీటి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



గండిమైసమ్మ చౌరస్తాలో నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

కుల గణనతో బీసీలకు మేలు: బీజేపీ

దుండిగల్, మే 2 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుల గణన చేపట్టాలని నిర్ణయించడంపై దుండిగల్ బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన గండిమైసమ్మ చౌరస్తాలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, కుల గణన చేపట్టాలని కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం వల్ల బీసీ వర్గాలకు మేలు జరుగుతుందన్నారు. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కులాలను, మతాలను విభజించి పాలించిది తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, వెంకటేష్‌నాయక్, ఎంబరి ఆంజనేయులు, వెంకటేష్‌నాయక్, భానుగౌడ్, రాజ్‌కుమార్, అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, కొమ్ము ప్రశాంత్, రోజా తదితరులు ఉన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న శ్రీధర్‌వర్మ, రఘుపతి

షాపూర్‌నగర్, మే 2 (ఆంధ్రజ్యోతి): సూరారం డివిజన్ గాజులరామారం ప్రధాన రహదారిలోని సంజయ్‌గాంధీనగర్‌లోని ఏపీజే అబ్దుల్‌కలామ్ విగ్రహం వద్ద ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి శుక్రవారం ఓబీసీ మోర్చా రాష్ట్ర సహ ప్రచార కార్యదర్శి పత్తి రఘుపతి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ ఓబీసీ మోర్చా కన్వీనర్ శ్రీధర్ వర్మ మాట్లాడుతూ, జనగణనతో పాటు, కుల గణన చేయాలని కేంద్ర మంత్రి వర్గం నిర్ణయించడంపై హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా జరిగే కుల గణనతో బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా ప్రోగాం సహ కోఆర్డినేటర్ సంగీత పాత్ర, మాజీ కార్యవర్గ సభ్యుడు సురేష్‌గౌడ్, జిల్లా మెర్చా నాయకులు సైదులు, నాయకులు రమేష్ పాల్గొన్నారు.

దడపుట్టిస్తున్న మ్యాన్‌హోళ్లు!

బండారి లేఅవుట్‌లోని రోడ్లపై పగిలిపోయి దర్శనం ● రాకపోకలకు ఇబ్బందిపడుతున్న స్థానికులు



బండారి లేఅవుట్‌లోని 10/2 రోడ్డులో ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

నిజాంపేట్, మే 2 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై మ్యాన్‌హోళ్లు ధ్వంసమై ప్రమాదకరంగా ఉన్నాయని, అధికారులు వాటికి మరమ్మతులు చేపట్టకపోవడంతో బిక్కుబిక్కుమంటూ ఆ రోడ్లపైనే ప్రయాణం చేయాల్సి వస్తోందని నిజాంపేట్‌లోని బండారి లేఅవుట్‌వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- బండారి లేఅవుట్‌లోని పలు రోడ్లపైన, రోడ్ల పక్కన ఉన్న మ్యాన్‌హోళ్లు ధ్వంసమై ప్రమాదకరంగా ఉన్నాయి. మరమ్మతులు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. రోడ్డు నం. 10/2లో మ్యాన్‌హోల్ పగిలిపోయి కొన్ని నెలలు అవుతోంది. అదే రోడ్డు చివరిలో మరమ్మతుల కోసం మ్యాన్‌హోల్‌ను తవ్వి వదిలేశారు.
- బండారి లేఅవుట్ నుంచి రాజధాని స్కూల్‌కు వెళ్లే రోడ్డులో ఓ అపార్టుమెంట్ ముందు మ్యాన్‌హోల్ ధ్వంసమైంది. మరమ్మతులు చేయకుండా అక్కడ ఒక సూచిక బోర్డు పెట్టి చేతులు దులుపుకున్నారు. రోడ్డు నెంబర్ 11లో ఎవరో మ్యాన్‌హోల్‌ను పగులగొట్టి రోడ్డుపైనే వేశారు. బండారి లేఅవుట్‌లో మ్యాన్‌హోళ్ల పరిస్థితి అధ్వానంగా ఉండటంతో కార్లు వెళ్లలేని పరిస్థితి ఉంది. కాలనీవాసులు కనీసం నడివెళ్లేందుకు వీలు పడటం లేదు. అధ్వాన్నంగా ఉన్న మ్యాన్‌హోళ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానికులు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు.



రాజధాని స్కూల్‌కు వెళ్లే దారిలో ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్



10వ నంబర్ రోడ్డులో ఇలా..



చెత్తను తొలగించడంతో వేంకటేశ్వర ఎన్‌క్లేవ్ కాలనీలో పార్కు వద్ద పరిశుభ్రంగా ఉన్న దృశ్యం

పార్కుల వద్ద చెత్త తొలగింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

పేట్‌బషీరాబాద్, మే 2(ఆంధ్రజ్యోతి): 'పార్కుల వద్ద పేరుకుపోయిన చెత్త' అనే శీర్షికన శుక్రవారం ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి కుత్బుల్లాపూర్ సర్కిల్ అధికారులు స్పందించారు. జీడిమెట్ల డివిజన్‌లోని గంగా ఎన్‌క్లేవ్, వేంకటేశ్వర ఎన్‌క్లేవ్ కాలనీల్లోని పార్కుల చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తుండటంతో ఉదయం వాకింగ్‌కు వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆ కథనంలో ఆంధ్రజ్యోతి పేర్కొంది. దీంతో జీహెచ్‌ఎంసీ శానిటేషన్ సిబ్బంది శుక్రవారం ఉదయం కాలనీల్లోని పార్కుల వద్ద పేరకుపోయిన చెత్తను తరలించారు. సమస్య పరిష్కారానికి సహకరించిన ఆంధ్రజ్యోతికి స్థానికులు, వాకర్స్ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

పేట్‌బషీరాబాద్, మే 2 (ఆంధ్రజ్యోతి) : రంగారెడ్డి బండ సబ్-స్టేషన్ పరిధిలోని ఫీడర్ల మరమ్మతుల కారణంగా శనివారం ఈ కింది ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ జ్ఞానేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

- ఉదయం 10 నుంచి 10.30 గంటల వరకు జయరామ్‌నగర్, రుక్మిణీ ఎస్టేట్, గణేష్ హౌసింగ్ సొసైటీ కాలనీ, శ్రీకృష్ణా నగర్, జేకే నగర్‌ల్లో కరెంట్ ఉండన్నారు.
- మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సాయిబాబానగర్, వాజ్‌పేయినగర్, పద్మానగర్ ఫేజ్-2, నాగులకుంట, ఎంఎన్‌రెడ్డినగర్ ఫేజ్-1లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని, వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.



ఎమ్మెల్యే వివేకానంద్‌ను సత్కరిస్తున్న ఉద్యమకారులు

ఎమ్మెల్యేకు తెలంగాణ ఉద్యమకారుల సత్కారం

కుత్బుల్లాపూర్, మే 2 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి వరంగల్ జిల్లాలో గతనెల 27వ తేదీన జరిగిన బీఆర్‌ఎస్ వజ్రోత్సవాలు జయప్రదం కావడంలో కీలక పాత్ర పోషించిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ విప్ కేపీ వివేకానంద్‌ను తెలంగాణ ఉద్యమకారులు సత్కరించారు. ఎమ్మెల్యేను శుక్రవారం చింతల్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంతప్ మాధవరెడ్డి గుమ్మడి మధు సూదన్ రాజు, నరేందర్‌రెడ్డి,కుంట సిద్ధిరాములు, సమ్మయ్య నేత, పులి మహేష్‌గౌడ్, నదీమ్ రాయి, యేసు, ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని నవజ్యోతి స్కూల్ విద్యార్థులు శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిశారు. ఎమ్మెల్యే వారిని అభినందించి పాఠశాల తరఫున నగదు పురస్కారాలను అందజేశారు. ఇందిరారెడ్డి, ఆదిత్య కృష్ణారెడ్డి, రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎప్‌సెట్

- సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు
- 'వీఎన్‌ఆర్' కాలేజీ వద్ద ఆలస్యంగా వచ్చిన ఒకరికి అనుమతి నిరాకరణ

నిజాంపేట్, మే 2 (ఆంధ్రజ్యోతి): ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రవేశం కోసం శుక్రవారం నిర్వహించిన టీజీ ఎప్‌సెట్ పరీక్ష నగర శివార్లలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో ప్రశాంతంగా జరిగింది. బాచుపల్లిలోని వీఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి కాలేజీలో, బీవీఆర్‌ఐటీ కళాశాలల్లో పరీక్ష జరిగింది. ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలు జరిగిన ఈ పరీక్ష రాసేందుకు వచ్చిన విద్యార్థులను 90 నిమిషాల ముందు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇచ్చారు. దీంతో విద్యార్థులందరూ సకాలంలో చేరుకొని తమ ఆధార్ కార్డు, ఐడీ కార్డు, హాల్‌టికెట్‌లను కళాశాల సిబ్బందికి చూపించి లోపలికి వెళ్లారు. వీఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి కాలేజీ వద్ద మాత్రం ఒక అభ్యర్థి ఆలస్యంగా రావడంతో వెనక్కి పంపేశారు. లక్డికాపూల్ నుంచి రావడం వలన 10 నిమిషాలు ఆలస్యమైందని విద్యార్థి బతిమిలాడినా పోలీసులు అనుమతించలేదు. మొత్తానికి ఇంజినీరింగ్ పరీక్ష ప్రశాంతంగా కొనసాగింది.



'వీఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి' వద్ద ఆలస్యంగా వచ్చిన విద్యార్థికి అనుమతి లేదని చెప్తున్న పోలీసులు, సెక్యూరిటీ



బీవీఆర్‌ఐటీ సెంటర్ వద్ద విద్యార్థుల హాల్‌టికెట్, ఆధార్ కార్డును పరిశీలిస్తున్న కళాశాల సిబ్బంది

బీసీ ఉద్యమాల ఫలితంగానే కులగణన నిర్ణయం

- బీసీ మహాసభ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్



మాట్లాడుతున్న కాసాని వీరేష్ తదితరులు

నిజాంపేట్, మే 2 (ఆంధ్రజ్యోతి): బీసీ ఉద్యమాల ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలనే ఆలోచనకు వచ్చిందని, జనాభా లెక్కలతో పాటు కులగణను కూడా నిష్పక్షపాతంగా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీసీ మహాసభ జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్‌ముదిరాజ్ అన్నారు. శుక్రవారం ఆయన బాచుపల్లిలో విలేకర్లతో మాట్లాడుతూ, కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా బీసీలు చేస్తున్న పోరాటానికి న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో ప్రముఖ బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ బీసీ వర్గాలకు జరు గుతున్న అన్యాయాన్ని గ్రహించి, వారిలో చైతన్యం తెచ్చే సంకల్పంతో బీసీ కులాలను ఏకంగా చేసి, ఉద్యమాలు నడిపారని అన్నారు. ఆయన కృషి ఫలితంగానే నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల అభ్యున్నతికి ముందుకు వచ్చాయన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా కులగణన చేపట్టి, సంపదలోను, వనరుల్లోను, విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయమైన వాటాను పంచాలని కాసాని వీరేష్ కేంద్ర కోరారు.



సత్కరిస్తున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులు

మందకృష్ణ మాదిగకు సత్కారం

దుండిగల్, మే 2 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘ పోరాటం చేసి, విజయ తీరం చేర్చిన మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించినందుకు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులు శుక్రవారం ఆయనను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మందకృష్ణ మాదిగను సత్కరించిన వారిలో ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ, ఎంఆర్పీఎస్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాచమల్ల యాదగిరి మాదిగ, దళిత సీనియర్ నాయకుడు గూడాల విజయ భాస్కర్‌రావు, కాటన్ దేవయ్య, రవి, కురుమయ్య ఉన్నారు.



షాపూర్‌నగర్‌లో గాలిదుమారానికి విరిగిపడిన ఫ్లెక్సీ

ఫ్లెక్సీలతో తరచూ ప్రమాదాలు

షాపూర్‌నగర్, మే 2(ఆంధ్రజ్యోతి): మేడే సందర్భంగా కార్మిక నాయకుడు చింతల నాగరాజు షాపూర్‌నగర్ ఉషోదయ టవర్స్ వద్ద ఏర్పాటుచేసిన భారీ ఫ్లెక్సీ గురువారం రాత్రి వీచిన గాలి దుమారానికి విరిగి కిందపడిపోయింది. ఫ్లెక్సీ పడే సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పిందని స్థానికులు అంటున్నారు. గతంలో కూన శ్రీశైలంగౌడ్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయన బర్త్‌డే సందర్భంగా షాపూర్‌నగర్ నుంచి ఐడీపీఎల్ వరకు విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన ఫెక్సీలు గాలి దుమారానికి ఊడిపడి ద్విచక్రవాహనంపై వెళ్తున్న భార్యాభర్తలపై పడటంతో గాయపడ్డారు. నాయకుల హంగూ ఆర్భాటాల కోసం హడావిడిగా ఏర్పాటుచేసే ఫ్లెక్సీలతో ప్రజలు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లేని పక్షంలో అధికారులు అనుమతులు నిలిపివేయాలని పలువురు కోరుతున్నారు.

అకారణంగా దాడి చేసిన వ్యక్తి రిమాండ్

పేట్‌బషీరాబాద్, మే 2 (ఆంధ్రజ్యోతి) : అకారణంగా దాడి చేసి గాయపర్చిన వ్యక్తిని పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. సుభాష్‌నగర్‌లోని పోచమ్మ ఆలయం సమీపంలో నివాసముండే సత్యనారాయణ కుమారుడు కొత్తగొడ సాయి తేజ(31) గత నెల 29న సాయంత్రం 6 గంటలకు స్థానికంగా గల వీబీ ఇంజినీరింగ్ వర్క్స్ కంపెనీ ముందు నుంచి బైక్‌పై వెళ్తూ నడుచుకుంటూ వెళ్తున్న ఇద్దరు వ్యక్తులను ఢీకొట్టబోయాడు. వారిద్దరూ చూసుకుని బైకును నడపమని అనడంతో, అప్పటికే మద్యం మత్తులో ఉన్న సాయి తేజ బండిని పక్కన నిలిపి వారిలో అబ్దుల్ ఆసీమ్‌పై దాడి చేసి కొట్టాడు. కిందపడేసి కాళ్లతో తన్నాడు. స్థానికులు ఇరువురికీ సర్ది చెప్పి సాయితేజను అక్కడి నుంచి పంపేశారు. దాడిలో గాయపడ్డ అబ్దుల్ ఆసీమ్‌ను చికిత్స నిమిత్తం సమీపంలోని క్లినిక్‌కు పంపించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు శుక్రవారం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

PUBLIC NOTICE

Members of General Public are hereby informed that my client Sri.Thokala Kutumba Rao, S/o Late Sri. Thokala Narayana Swami, Aged about 79 years, Occ: Retired Employee, R/o. H.No. 46-539, Bhagath singh Nagar, Near Sai Baba Temple, Quthbullapur Mandal, Ranga Reddy District, Telangana State, who is the absolute owner and possessor of House No. 4-46-539, Survey No. 155/Part, consisting of Ground + 2 Floors, to an extent of 81.00 sq. yards, Situated at Quthbullapur Mandal, Ward No.4, Block No.46, Medchal Malkajgiri District, Telangana State, being the property acquired/purchased under Sale Deed bearing document no. 5929/2014 dated 06.05.2014, SRO Ranga Reddy, Cancellation of Sale Deed Document No. 12478/2016 Dated 02.11.2016 registered at SRO Kukatpally and Gift Settlement Deed document no. 12478/2016, has lost the original Deeds while travelling Paradise to Malakpet within the limits of Chaderghat Police Limits. In the event of the said original Deeds being found out by any of the member of the general public, they are requested to kindly hand over the documents to the undersigned. In such an event the said person would be rewarded suitably by my client and my client also given police complaint with the Chaderghat Police Station about the loss of documents.

G.SATYANARAYANA, Advocate
#Office No. MIG-4, Phase-VIII,
KPHB Colony, Hyderabad-500072
Telangana State. Ph: 9908194701



నిజాంపేట్ వార్డు ఆఫీసుకు వెళ్లే దారిలో కొనసాగుతున్న రోడ్డు తవ్వకాలు



కొత్త రోడ్డు వేయకుండా వదిలి వేయడంతో ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోళ్లు

పనులు పూర్తికాక అగచాట్లు!

● రహదారులను తవ్వి వదిలేసిన కాంట్రాక్టర్ ● పట్టించుకోని కార్పొరేషన్ అధికారులు

నిజాంపేట్, మే 2 (ఆంధ్రజ్యోతి): అర్ధాంతరంగా ఆగిన రోడ్ల నిర్మాణ పనుల కారణంగా నిజాంపేట కార్పొరేషన్ ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. నిజాంపేట్ పరిధిలో చేపట్టిన గ్రామ వార్డు ఆఫీసు రోడ్డు, పోస్టాఫీసు రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాపోవడంతో రాకపోకలకు నానా అవస్థలు పడుతున్నారు. కొత్త రోడ్లు వేసేందుకు పాత రోడ్లను కాంట్రాక్టర్ ఎక్సకవేటర్ సహాయంతో పూర్తిగా తవ్వించాడు. దీంతో రోడ్డు మధ్యలో ఉన్న డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు పైకి తేలాయి. వాహనాలు వీటికి తగలడంతో పగిలిపోతున్నాయి. పనులను సకాలంలో పూర్తి చేయాల్సిన కాంటాక్టర్ అర్ధాంతరంగా నిలిపివేశాడు. అధికారులు పనులను పర్యవేక్షించకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. అసలు ఈ పనులను పూర్తి చేస్తారా? లేదా? అనే సందేహాలను కూడా స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఈ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేస్తే బాగుంటుందని స్థానికులు కోరుతున్నారు.



తవ్విన రోడ్డుపైనే వాహనాల రాకపోకలు



ఆంధ్రజ్యోతి | ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి | పున్నారావు: 9985921366